



# అనంత ప్రభ

తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5

బుధవారం 17 డిసెంబర్ 2025


# మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో కార్డియాక్ ఫెయిల్యూర్ బాధిత మహిళకు ఎన్టీఆర్ వైద్య మిత్ర కింద వైద్యం





ధర్మవరం, డిసెంబర్ 16(అనంత ప్రభ)

ధర్మవరం పట్టణానికి చెందిన దేవరకొండ భాగ్యలక్ష్మి అనే మహిళ రెండు సంవత్సరాల క్రితం కార్డియాక్ ఫెయిల్యూర్‌కు గురయ్యారు. ఇటీవల ఆమె ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో ఈ నెల 9వ తేదీన అనంతపురంలోని సవేరా హాస్పిటల్‌లో ఆమెను అత్యవసరంగా అడ్మిట్ చేశారు.

అయితే కార్డియాక్ ఫెయిల్యూర్‌కు సంబంధించిన చికిత్సలు ఎన్టీఆర్ వైద్య మిత్ర పథకం కింద అందించడం కుదరదని ఆసుపత్రి సిబ్బంది ఆమె కుటుంబ సభ్యులకు తెలియజేశారు. దీంతో తీవ్ర ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు వెంటనే ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖల మంత్రి సత్య కుమార్ యాదవ్ గారి కార్యాలయానికి తెలియజేశారు. విషయం తెలుసుకున్న మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు వెంటనే స్పందించి, మానవతా దృక్పథంతో ప్రత్యేక చొరవ తీసుకుని కార్డియాక్ ఫెయిల్యూర్‌కు సంబంధించిన వైద్య చికిత్సలను ఎన్టీఆర్ వైద్య మిత్ర పథకం కిందనే అందించాలని ఆసుపత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి గారి ఆదేశాల మేరకు సవేరా హాస్పిటల్ వైద్యులు వెంటనే చికిత్సలు ప్రారంభించగా, విజయవంతంగా వైద్యం అందించి ప్రస్తుతం దేవరకొండ భాగ్యలక్ష్మి డిశ్చార్జ్ అయ్యారు.

ఈ సందర్భంగా ఆమె కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, "అర్ధరాత్రి సమయంలో మేము ఫోన్ చేసినప్పటికీ ఎలాంటి విసుగు లేకుండా స్పందించి, ఎన్టీఆర్ వైద్య మిత్ర అప్రూవల్ అందించి మా కుటుంబ సభ్యురాలికి ప్రాణదానం చేసిన మంత్రి సత్య కుమార్ యాదవ్ గారికి మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటాం. మీలాంటి ప్రజాప్రతినిధుల సేవలు మన రాష్ట్రానికి మాత్రమే కాదు దేశానికి కూడా అత్యంత అవసరం" అని హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ప్రజల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యతగా పనిచేస్తూ, అవసరమైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ వైద్య పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నారని ఈ సంఘటన మరోసారి స్పష్టం చేస్తోందని స్థానికులు అభిప్రాయపడ్డారు

# డి. హీరేహాళ్ పోలీసు స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ పి. జగదీష్



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ )

అనంతపురం జిల్లా డి. హీరేహాళ్ పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్ ఈరోజు వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్‌లోని పరిపాలనా వ్యవస్థ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సవివరంగా పరిశీలించారు.

స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసులు, కోర్టు సంబంధిత కేసుల స్థితిగతులు, ఎఫ్‌ఐఆర్‌లు, కేస్ డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్ రికార్డులు, సీజ్ చేసిన వస్తువుల భద్రత వంటి అంశాలను ఎస్పీ గారు ప్రత్యేకంగా తనిఖీ చేశారు.

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో నమోదు చేసి, న్యాయబద్ధంగా విచారణ చేపట్టాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ గారు అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులకు సంబంధించిన కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడిన ఎస్పీ గారు, విధుల నిర్వహణలో నిబద్ధత, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీసు శాఖపై విశ్వాసం పెంపొందించేలా పనిచేయాలని సూచించారు. నేరాల నియంత్రణ, రౌడీ షీటర్లు, అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ పోలీసింగ్‌ను బలోపేతం చేయాలని... గ్రామస్థాయిలో అసాంఘిక కార్యకలాపాల కట్టడి, గంజాయి అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, బాల్య వివాహాలు నిరోధించడం, మహిళల భద్రతకు సంబంధించి అమలులో ఉన్న చట్టాలు, శక్తి యాప్ ప్రయోజనాలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. స్టేషన్ పరిధిలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్ , సి.ఐ వెంకటరమణ, ఎస్సై గురునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో దేవాలయం అర్చకులకు ప్రాణ భయం



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ )

అనంతపురం సింగనమల మండల కేంద్రంలోని దుర్గయ్య స్వామి ఆలయ పూజారి పై అధికార పార్టీ నేతలు దౌర్జన్యంగా వివరించడంతో ఆలయ పూజారి రమణాచారి అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. రెండు రోజులుగా కొనసాగుతున్న నిరాహార దీక్షలో విశ్వహిందూ పరిషత్, జై భీమ్ పార్టీ, గిరిజన సంక్షేమ సంఘం, బ్రాహ్మణ సంఘం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి డాక్టర్ సైజునాథ్ లు పరామర్శించి పూజారి రమణాచారి కి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఒక సామాన్య పూజారిని అధికార పార్టీ నేతలు వివరించిన తీరు పట్ల విచారం వ్యక్తం చేస్తూ ఈ సంఘటనపై పూర్వ వాతావరణం నెలకొనేందుకు కావలసిన చర్యలు అన్ని చేపడతామని మద్దతుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏడాదికాలంగా అధికార పార్టీ నేతలు గుప్తనిధుల కోసం నియోజకవర్గంలోని అధికార పార్టీకి చెందిన వ్యక్తులు స్వామిపై దౌర్జన్యంగా భయభ్రాంతులకు గురిచేస్తూ బెదిరించి ఆలయం నుంచి తన్ని తరిమేయడం పట్ల ప్రజాసంఘాల నాయకులు, సర్ కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న కౌలుట్లయ్య పూజారి పట్ల దౌర్జన్యపూరితంగా వ్యవహరిస్తూ తీవ్రంగా బెదిరించడమే కాకుండా ఆలయం మొదలు వెళ్లకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని బెదిరించారని ఆలయ పూజారి రమణాచారి తెలిపారు. పూజ రమణ చారి అనంతపురం ఆమరణ నిరాహార దీక్ష చేస్తుండగా దౌర్జన్యంగా మరో వ్యక్తిని పూజారుగా నియమించి ఆలయం తాళాలు పగలగొట్టి పూజారికా నిర్వహించడం పట్ల ప్రజాసంఘాల నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆలయంలో పెద్ద ఎత్తున ఉన్న గుప్తనిధుల కోసమే ఆలయ పూజారి పై స్థానిక కుల సంఘం నాయకులు రెచ్చగొట్టి దాడికి పాల్పడ్డారని రమణాచార్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయ పూజారి పట్ల వివరించిన అమరజాల నిరసనగా రమణచార్యులు సాగిస్తున్న ఆమరణ నిరాహార దీక్ష పట్ల జిల్లా అధికారులు కానీ, తెలుగుదేశం పార్టీ నాయకులు గానీ స్పందించకపోవడం విశేషం ఆలయ పూజారి రమణాచార్యులకు మద్దతుగా వచ్చిన కుల సంఘాల నాయకులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సింగనమల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ శైలజానాథ్ సమస్య పరిష్కారానికి ఆలయ పూజారి వెంట వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు

# పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ )

డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.ఈ. బి.దేవి.

డిసెంబర్ 21 /20 25 ఆదివారం నాడు జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ తో పాటు అన్ని అనుబంధ శాఖలు పాల్గొని విజయవంతం చేయాలని గౌరవ కలెక్టర్ గారు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అందుకు అనుగుణంగా అన్ని వైద్య ఆరోగ్యశాఖ అనుబంధ శాఖలను సమన్వయం చేసుకొని పల్స్ పోలియో కార్యక్రమం ను విజయవంతం చేస్తామని ఈ సందర్భంగా ఓ ప్రకటనలో తెలిపారు.

పల్స్ పోలియో కార్యక్రమము పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడం కోసం అందుకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తన కార్యాలయంలో విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు సంవత్సరాల వయస్సు లోపు ప్రతి చిన్నారికి పల్స్ పోలియో చుక్కలు ఇవ్వడం జరుగుతుందని , ప్రస్తుతం భారతదేశము పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ కొన్ని దేశాల్లో పోలియో ఇప్పటికీ ఉన్నందువల్ల తిరిగి మన దేశంలో పోలియో కేసులు మనదేశంలో రావచ్చని ముందు జాగ్రత్తగా పోలియో చుక్కలు ఐదు సంవత్సరంలోపు పిల్లలందరికీ తగిన మోతాదులో ప్రతిసారి పోలియో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోలియోపై విజయం సాధించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త డా. డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్,జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శేష భూషణ్ రెడ్డి, జిల్లా లెప్రసీ,టీబి,ఎయిడ్స్ అధికారి డాక్టర్ జయలక్ష్మి, జిల్లా మలేరియా అధికారి ఓబులు,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ విష్ణు మూర్తి మొదలగు వారు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ మండల నాయకుల సమావేశం



యాడికి, డిసెంబర్ 16(అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పక్క మండలాలకు చెందిన కొంతమంది దళిత సంఘాల నాయకులు యాడికి మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తూ, తహసిల్దార్ ప్రతాప్‌రెడ్డిని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఏ అంశమైనా పూర్తి స్థాయిలో పరిశీలించి, తప్పు జరిగితే సంబంధిత వివరాలు నిర్ధారించిన తర్వాతే మీడియా ముందుకు రావాలని వారు సూచించారు. దళితులకు న్యాయం చేస్తూ సమస్యలను పరిష్కరిస్తున్న తహసిల్దార్‌పై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరైన నాయకత్వం కాదని విమర్శించారు. స్థానిక సమస్యలు తెలియని పక్క మండలాల నాయకులు యాడికి మండలములోని గ్రామాల్లో ఎస్సీ, ఎస్సీల మధ్య విభేదాలు సృష్టిస్తూ, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పేరుతో ఇతరులను బ్లాక్‌మెయిల్ చేయడం వల్ల దళితులకు నష్టం జరుగుతోందని తెలిపారు. యాడికి మండలంలో దళితులకు నిజంగా అన్యాయం జరిగితే స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు ముందుండి పోరాడతామని, అవసరమైతే ఉద్యమాలు కూడా చేస్తామని హెచ్చరించారు. భవిష్యత్తులో ప్రభుత్వ అధికారులపై బ్లాక్‌మెయిల్ రాజకీయాలు కొనసాగితే తగిన విధంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో యాడికి మండల ఎంఆర్పీఎస్ నాయకులు పండు శ్రీరాములు, గండికోట లక్ష్మణ్, జి నరసింహులు, ఎన్ సూర్యుడు, జి కుల్లాయప్ప, వెంకటరాముడు, ఆర్ కంబగిరి స్వామి, ఉప్పలపాడు హనుమంతు, ఎం రాముడు, జి కంబగిరి స్వామి, వీరన్న, రాజు, చిన్న రాముడు, టైలర్ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి ఆరోగ్య సమస్యపై స్పందించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



ధర్మవరం, డిసెంబర్ 16 (అనంత ప్రభ )

ధర్మవరం పట్టణానికి చెందిన పేద చేనేత కార్మికులు జిహావేశ్వర%-%లక్ష్మి దంపతుల కుమార్తె జీవితం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం ఇటీవల స్థానికంగా మంత్రి దృష్టికి వచ్చింది. ఈ పరిస్థితిని తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వెంటనే స్పందించి, బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు కి ఆదేశించారు.

మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ధర్మవరం కేశవనగర్‌లో ఉన్న జీవిత నివాసానికి స్వయంగా వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చిన్నారి జీవిత ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వైద్యుల అభిప్రాయాలను సేకరించారు. అవసరమైన మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహకారం అందిస్తామని కుటుంబానికి భరోసా ఇచ్చారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారికి తక్షణ వైద్య సహాయం అందేలా సంబంధిత వైద్య శాఖ అధికారులు, ఆసుపత్రి యాజమాన్యంతో సమన్వయం చేస్తామని హరీష్ బాబు తెలిపారు. పేద చేనేత కుటుంబాలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ముఖ్యంగా ఆరోగ్య సమస్యల్లో ఎవ్వరూ ఒంటరిగా ఉండాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు

## ధనుర్మాస పూజలో పాల్గొన్న బాల రమేష్ బాబు



యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
మంగళవారం ధనుర్మాసం ప్రారంభాన్ని పురస్కరించుకొని యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి సన్నిధిలో స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో యాడికి మండల వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బాలా రమేష్ బాబు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ పూజా కార్యక్రమంలో వేళ్ళ బోయిన వెంకటేష్, కలమడి రామ్మూర్తి, రంగారెడ్డి, ఎరుకలప్ప, దేరంగుల శివశంకర్, కలమడి కర్ణాకర్ తదితరులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు

## ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఇ సి మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు




యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని శ్రీ శివ లక్ష్మీ చేన్నకేశవ స్వామి ఆలయంలో ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న వైయస్సార్సీపి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు మెంబెర్ బొంబాయి రమేష్ నాయుడు ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామమోహన్, వార్డ్ సభ్యులు గజ్జి బాల పెద్దయ్య, పేరం పరమేశ్వర రెడ్డి, వైసీపీ నాయకులు పొంతల కిట్టయ్య, చిట్టెంరెడ్డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రాయల చెరువులో లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ)
యాడికి మండలం రాయలచెరువు గ్రామంలో మంగళవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అశ్విని సాయి హెూటల్ ఎదురుగా తాడిపత్రి నుంచి గుత్తికి వెళ్తున్న లారీ రాయల చెరువు గ్రామానికి చెందిన గందోడు నారాయణను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నారాయణకు రెండు కాళు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన నారాయణను కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపూర్‌కు తరలించారు.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



యాడికి, డిసెంబర్ 16(అనంత ప్రభ)
యాడికి మండల కేంద్రములోని రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే వృద్ధాశ్రమంలో కీ"శే" మక్కాల సత్యనారాయణ జయంతి సందర్భంగా ఆయన భార్య మక్కాల సంగీత, కుమారుడు తేజేశ్వర్, తల్లి బాల వెంకటమ్మ, అత్త లక్ష్మి, మామ ఆదినారాయణ వీరి కుటుంబము ఉదయకాల టిఫిన్, మధ్యాహ్న భోజనము వారే స్వయంగా సిద్ధపరచుకొని ఆశ్రమంలోని నిరాశ్రయులందరికీ కుటుంబమంతా కలిసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.




## వృద్ధుల కోసం స్టార్ పారడైజ్ హైస్కూల్ వారి సేవా కార్యక్రమం



యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రములోని చవ్వా అశ్వర్థమ్మ వృద్ధాశ్రమంలో స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుస్తుల పంపిణీతో పాటు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వృద్ధులకు సేవలందించారు. ఈ సందర్భంగా స్టార్ ప్యారడైజ్ హైస్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు నాగేంద్ర, ఇలాహి, రంగ మాట్లాడుతూ కన్నబిడ్డల ఆదరణకు నోచుకోని వృద్ధులకు తమ వంతు సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో వృద్ధుల సంక్షేమానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. వృద్ధాశ్రమ నిర్వాహకుడు పామిశెట్టి బాలయ్య మరియు వృద్ధులు పాఠశాల యాజమాన్యం, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శశి నేత్ర, పరమేష్,రాజశేఖర్, జవాన్ ఆది తదితరులు పాల్గొన్నారు

## విజయవంతంగా మూడవ ఏడాదిలోకి అడుగుపెట్టిన శ్రీరామ పట్టు వస్త్రాలయం






యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
యాడికి మండల కేంద్రంలోని శ్రీ పాండురంగ స్వామి వీధిలో గల శ్రీరామ పట్టు వస్త్రాలయం ఖాతాదారుల విశేష ఆదరణతో విజయవంతంగా మూడవ ఏడాదిలోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా మంగళవారం రెండవ వార్షికోత్సవాన్ని ప్రొప్రైటర్లు మూలింటి శివప్రసాద్, కె.బి.డి. రామిరెడ్డి, కుండా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపార ప్రముఖులు, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో హాజరై యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ముందు దైవ ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన ప్రముఖులు, ఖాతాదారులకు తేనీటి విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ ఖాతాదారుల నమ్మకం, నిరంతర ఆదరణతోనే ఈ స్థాయికి చేరుకోగలిగామని పేర్కొన్నారు. నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ పట్టు వస్త్రాలతో పాటు ఆధునిక డిజైన్లతో కూడిన విభిన్న రకాల వస్త్రాలను వినియోగదారులకు మరింత చేరువ చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలతో ముందుకు సాగనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దాసరి కృష్ణ, చింతా ఓబుల కొండయ్య, లింగం చంద్రశేఖర్, చారుగుండ్ల చెన్నప్ప, కాల్వ శ్రీనివాసులు, మాదన పుల్లయ్య, గుండా నారాయణస్వామి, సంజీవ నాయుడు, సారెడ్డి రామచంద్రారెడ్డి, ఎం. శ్రీనివాసులు, ఫరూక్, చింతా రంగస్వామి, జూజారే రాజు, ప్రసాద్, రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎఫ్ఐ రాష్ట్రకమిటీ సభ్యునిగా తరిమెల గిరి




శింగనమల, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు తిరుపతి నగరంలో అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు జరిగాయి. ఈ రాష్ట్ర మహాసభలలో నూతన రాష్ట్ర నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ రాష్ట్ర నాయకత్వంలో సింగనమల మండలం తరిమెల గ్రామానికి చెందిన గిరి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమంలో శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ కేంద్రముగా చేసిన అనేక ఉద్యమాల ఫలితంగా కార్యకర్త స్థాయి నుంచి జిల్లా అధ్యక్షునిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యను చదువుకుంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి ఉద్యమానికి పరిచయమయ్యారు. యూనివర్సిటీలో విసి పాలనావర్గ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ న్యాయవిద్య కోర్సులు రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాలు, విసీ అనర్హతకు సంబంధించి, యూనివర్సిటీలో యాగానికి సంబంధించి అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఈ ఉద్యమాలను గుర్తించిన జిల్లా నాయకత్వం జిల్లాస్థాయిలో జిల్లా అధ్యక్షునిగా అంచలంచలుగా ఎదిగారు. ప్రస్తుతం జరిగిన మహాసభల్లో రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరువు జిల్లాలో అనేక విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ విద్యార్థి ఉద్యమాన్ని మరింత ముందు తీసుకెళ్తామని అన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ హుండీ లెక్కింపు,టెంకాయల



ఆత్మకూరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 24వ తేదీ ఉదయం 9 గంటలకు దేవాలయ హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ జి.వేణుగోపాల్ రెడ్డి, ఈవో బి. బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

26 వ తేదీన దేవాలయ ప్రాంగణంలో టెంకాయలు అమ్ముకోవడానికి బహిరంగ వేలంపాట నిర్వహిస్తున్నామని వేలంలో పాల్గొని వారు 26వ తేదీ ఉదయం 11 గంటలకు దేవస్థానం లో జరిగే వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలియజేశారు. టెంకాయల వేలంపాటలో పాల్గొన్నదలచిన వారు ముందుగా పదివేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెను. వేలంపాట ముగిశాక వేలం పాటలో అధిక మొత్తంలో పాడి అవకాశం చేజిక్కించుకున్న వారు తదుపరి మొత్తం చెల్లించవలసి ఉంటుందని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ పాలకమండలి మరియు దేవదాయ ధర్మదాయ శాఖ తెలియజేశారు

## మాతా శిశు మరణాల సమీక్షా సమావేశం



అనంతపురం, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈ.బి దేవి అధ్యక్షతన మాతా శిశు మరణాల సమీక్షా సమావేశం జరిగింది . ఈ సమావేశం లో జిల్లా వ్యాప్తంగా జరిగిన ఆరు శిశు మరణాల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డి యం హెచ్ గారు మాట్లాడుతూ..హై రిస్క్ కేసుల పై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది తీసుకుంటున్న చర్యల పై ఆరా తీశారు. గర్భిణీ సేవలు ప్రసవానంతర సేవలలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని పేర్కొన్నారు. హై రిస్క్ కేసుల కు సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న పరీక్షలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారీగా సంబంధిత అధికారులు సమావేశాలు జరపాలని పేర్కొన్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో అందాల్సిన సేవలు మరియు ప్రసవానంతర సేవలపై క్షేత్రస్థాయి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజ నిర్వహణ



ఆత్మకూరు, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
ఆత్మకూరు మండలం పంపునూరు గ్రామంలో వెలిసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం సంధర్భంగా స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం, అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము"నిర్వహించాడు ఆలయ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి బి. బాబు, తెలియజేశారు. ఈ పూజా కార్యక్రమాల యందు భక్తులు స్వామివారి అభిషేకం మరియు హెూమము నందు పాల్గొనడమైనది.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన సింగనమల తెలుగుదేశం నాయకులు



శింగనమల, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
శింగనమల మండలం రాచేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు రవి భార్య ప్రమీల అకాల మరణం మరణంతో మృతురాలు కుటుంబాన్ని తెలుగుదేశం నాయకులు మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ మాజీ మండల పార్టీ కన్వీనర్ గుత్తా ఆదినారాయణ మాజీ ఎంపీపీ వెంకటేష్ కొయ్యగూర పెద్దన్న డీలర్ వెంకటనారాయణ ఎంపీపీతెలుగుదేశం నాయకులు రంగారెడ్డి విజయ్ కుమార్ మట్లగుంది రామకృష్ణ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## కల్లు మర్రి, రైతు సేవ కేంద్రం నుండి 30 భాగులు వేరుసెనగ రైతులకు పంపిణీ




మడకశిర, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
మడకశిర శాసనసభ్యులు ఎం యస్ రాజు అన్నమరియు మాజీ శాసనమండలి సభ్యులు శ్రీ గుండుమల తిప్పేస్వామి అన్న ఆదేశాల మేరకుబాగాలేదన్న ఇంగ్లీష్ నేర్చుకుంటారు. ఈరోజు కల్లుమర్రి రైతు సేవా కేంద్రం నందు 30 బ్యాగులు వేరుశనగను రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు నరసన్న, నారాయణప్ప, మల్లికార్జున,గోవిందప్ప డీలర్ మధుసూదన్ నాగభూషణం అగ్రంపల్లి మారుతి రెడ్డి సదాశివరెడ్డి పెద్ద మూర్తి బజ్జి నారాయణ గౌడ్, మూర్తి రామలింగప్ప గోవిందప్ప రామాంజప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ శాంత జయరామ్, కంటి ఆపరేషన్లు ప్రారంభం.



మడకశిర, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
నీలకంఠాపురం గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు స్వతంత్ర సమరయోధులు శ్రీరామ రెడ్డి కుటుంబ సభ్యులు ఇటీవలి ప్రారంభించిన డాక్టర్ శాంత జయరామ్ కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు ప్రారంభించమన్నారు. అడ్మినిస్ట్రేటర్ నవీన్,ఇందులో షుగర్ కలవారికి ప్రత్యేక కంటి పరీక్షలు,అన్ని వయసులో కలవారికి సంపూర్ణ కంటి పరీక్షలు,నల్ల గుడ్డు వ్యాధుల చికిత్స,ఫెకో పద్ధతి ద్వారా శుక్లాం శాస్త్ర చికిత్స, పిల్లలకు ప్రత్యేక కంటి పరీక్షలు,రెటీనా లేజర్ ఇంజక్షన్లు, పొడిబారిన కళ్ళు చికిత్సకు పూర్తిగా వైద్య చికిత్సలు అందిస్తామన్నారు .ఇలాంటి సౌకర్యాలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు నవీన్.ఈ కార్యక్రమంలో ఎల్వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్ శాంత జయరామ్ కంటి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ నవీన్, మరియు డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు...

## కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పిలుపుతో ఢిల్లీకి మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం, డిసెంబర్ 16 (అనంత ప్రభ )
రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖల గౌరవ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారికి కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గారి నుంచి ప్రత్యేక పిలుపు అందింది. ఈ నేపథ్యంలో రేపు ఉదయం ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గారిని మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలవనున్నారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలు, ముఖ్యంగా ఆరోగ్య, వైద్య విద్య రంగాల్లో కేంద్ర%–%రాష్ట్ర సమన్వయంతో అమలు చేయవలసిన పథకాలు, ఆసుపత్రుల అభివృద్ధి, మెడికల్ కాలేజీల బలోపేతం, ప్రజారోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై చర్చ జరిగే అవకాశముందని తెలుస్తోంది. ఈ ఢిల్లీ పర్యటనలో మంత్రి సత్యకుమార్ యాదవ్ గారితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ గారు కూడా పాల్గొననున్నారు. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర సహకారంతో చేపట్టవలసిన కార్యక్రమాలపై ఈ సమావేశం రాష్ట్రానికి ఎంతో ప్రాధాన్యత కలిగినదిగా భావిస్తున్నారు.కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గారితో జరిగే ఈ భేటీ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి అవకాశాలు, ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోబడతాయనే ఆశాభావాన్ని బీజేపీ నాయకులు వ్యక్తం చేస్తున్నారు.

## యాడికిలో మినీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి చర్యలు ప్రారంభం



యాడికి, డిసెంబర్ 16 (అనంత ప్రభ)

తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు యాడికి మండల కేంద్రములోని నంది విగ్రహం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో మినీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి ప్రాథమిక చర్యలు చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా వృథాగా పడి ఉన్న ఈ ప్రభుత్వ స్థలాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తీసుకురావాలనే ఉద్దేశంతో మండల సర్వేయర్ ద్వారా సర్వే నిర్వహించి, ప్రభుత్వ స్థలం ఎంతవరకు ఉందో నిర్ధారించారు. అనంతరం జేసీబీ సహాయంతో అక్కడ ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి స్థలాన్ని పూర్తిగా చదును చేశారు. మినీ హెల్త్ సెంటర్ నిర్మాణం చేపట్టడం ఆనందంగా ఉందని కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాడిపత్రి శాసనసభ్యులు జె.సి. అస్మిత్ రెడ్డి గారికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, మాయకుంట్ల నారాయణస్వామి, బోయ రవి, రహంతుల్లా, ఫైబర్ చందు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ

ధర్మవరం, డిసెంబర్ 16 (అనంత ప్రభ )

ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో అంగన్వాడీ వర్కర్లకు 5%+% మొబైల్ ఫోన్లను పంపిణీ, అలాగే మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలు అందించే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పాల్గొని స్వయంగా అంగన్వాడీ వర్కర్లకు 5%+% మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. అలాగే మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా లభించిన ప్రమోషన్ పత్రాలను ఆయన తమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ, అంగన్వాడీ వర్కర్లు గ్రామీణ స్థాయిలో ప్రభుత్వానికి కీలకమైన సేవలను అందిస్తున్నారని, వారి కృషి వల్లే మహిళా%-%శిశు సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరుతున్నాయని అన్నారు. మహిళా%-%శిశు సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంటూ ప్రజా సంక్షేమ పాలనకు నాంది పలుకుతోందని హరీష్



బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు పనిచేస్తున్న మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్గ్రేడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిర్ణయంతో ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడి, సేవల పరిధి విస్తరించనుందని అన్నారు. గర్భిణీ మహిళలు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన పోషణ, ఆరోగ్య సేవలు అందడంతో పాటు ప్రభుత్వ పథకాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుందని వివరించారు.

అదేవిధంగా, ఇప్పటివరకు సేవలందిస్తున్న మినీ అంగన్వాడీ వర్కర్లకు మెయిన్ అంగన్వాడీ వర్కర్లుగా ప్రమోషన్లు కల్పించడం ద్వారా వారి సేవలకు తగిన గుర్తింపు లభించిందని హరీష్ బాబు తెలిపారు. ఈ ప్రమోషన్లతో వర్కర్ల ఆత్మవిశ్వాసం పెరిగి, మరింత బాధ్యతాయుతంగా, నిబద్ధతతో ప్రజలకు సేవలందించేందుకు ప్రోత్సాహం కలుగుతుందని అన్నారు. డిజిటల్ యుగానికి అనుగుణంగా అంగన్వాడీ వ్యవస్థను ఆధునీకరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వమే అంగన్వాడీ వర్కర్లకు 5%+% మొబైల్ ఫోన్లను అందజేస్తోందని పేర్కొన్నారు. ఈ మొబైల్ ఫోన్ల ద్వారా పిల్లల ఆరోగ్య వివరాలు, పోషణ సమాచారం, గర్భిణీ మహిళల రికార్డులు, ప్రభుత్వ పథకాల అమలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు అధికారులతో వేగంగా సమన్వయం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. అంగన్వాడీ వర్కర్ల సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, భవిష్యత్తులో కూడా వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు







## తలకాయ కూర వండడం రావడం లేదా? ఇలా అయితే సింపుల్



తలకాయ కూర మటన్ విభాగం కిందకే వస్తుంది. మేక, గొర్రెల తలలతోనే ఈ కూరను వండుతారు. అందుకే మటన్ తినడం వల్ల కలిగే లాభాలన్నీ ఈ కూర తిడనం వల్ల కలుగుతాయి. మటన్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి మహిళలు అధికంగా తింటే మంచిది. వీరికి రక్తహీనత సమస్య అధికంగా ఉంటుంది. ఈ మటన్లో బి విటమిన్లు అధికంగా లభిస్తాయి.గర్భిణులు మటన్ తినడం వల్ల పుట్టబోయే బిడ్డకు చాలా లాభాలు కలుగుతాయి. మటన్లో ఉండే పొటాషియం రక్తపోటు, గుండెజబ్బులు, కిడ్నీ సంబంధ వ్యాధులు రాకుండా కాపాడతాయి. ఇందులో ఉండే కాల్షియం దంతాలు, ఎముకల గట్టిదనానికి సహకరిస్తాయి. తలకాయ కూర సులువుగా ఎలా వండాలో చూడండి.

%కావాల్సిన పదార్థాలు

తలకాయ మాంసం - అరకిలో
ఉల్లిపాయ - ఒకటి
అల్లం వెల్లుల్లి పేస్టు - రెండు స్పూన్లు
కారం - ఒక స్పూను
పసుపు - ఒక స్పూను
గరం మసాలా - ఒక స్పూను
కొత్తమీరు తరుగు - నాలుగు స్పూనులు
ధనియాల పొడి - ఒక స్పూను
ఉప్పు - రుచికి సరిపడా
కొబ్బరి తురుము - ఒక స్పూను
మిరియాల పొడి - అరస్పూను
(కొబ్బరి తురుము మీకు నచ్చితే వేసుకోవచ్చు. వేయకపోయినా రుచి బాగానే ఉంటుంది)

తయారీలో ఇలా

1. తలకాయ కూరను బాగా కడిగి పెట్టుకోవాలి.
2. ఉల్లిపాయలు నిలువుగా సన్నగా తురమాలి. స్టవ్ పై కుక్కర్ పెట్టి అందులో నూనె వేయాలి.
3. నూనె వేడెక్కాక ఉల్లిపాయ ముక్కలు వేసి వేయించాలి.
4. అల్లం వెల్లుల్లి పేస్టు కూడా వేయించాలి. పసుపు, కారం కూడా కలపాలి.
5. అందులో తలకాయ కూర వేసి మూత పెట్టి రెండు విజిల్స్ వచ్చేదాకా ఉడికించాలి.
6. స్టవ్ మీద మరో కళాయి పెట్టి కుక్కర్లోని కూరను ఇందులోకి మార్చాలి.
7. ఉప్పు కూడా వేసి కాసేపు ఉడికించాలి.
8. ముక్క 90 శాతం ఉడికిపోయాక మిరియాల పొడి, ధనియాల పొడి, గరం మసాలా, కొబ్బరి తురుము వేసి ఉడికించాలి. అప్పటికే కూర బాగా ఉడికి మంచి వాసన వస్తుంది.
9. స్టవ్ కట్టేశాక పైన కొత్తిమీర చల్లి సర్వ్ చేయాలి. నాన్ వెజ్ ప్రియులెందరికీ తలకాయ కూరంటే ప్రాణం. ప్రత్యేకంగా వండుకుని తింటారు. ఇలా వండుకుని తింటే చాలా టేస్టీగా ఉంటుంది.

## బేకింగ్ సోడాతో ఇలా చేస్తే ఫర్నీచర్‌పై మరకలు పోతాయి

ప్రతి ఇంట్లోనూ ఫర్నీచర్ ఉంటాయి. సోఫా, మ్యాట్రెసెస్, చైర్స్ ఇలా చాలా రకాలు ఉంటాయి. వీటిని క్లీన్ చేసేందుకు చాలా టిప్స్ పాటించాలి. దీని వల్ల సోఫాలు చక్కగా క్లీన్ అవుతాయి. మరి అలా ఎఫెక్టివ్‌గా ఎలా దులపాలో ఇప్పుడు చూద్దాం.

ముందుగా మ్యాట్రెసెస్, సోఫా ఇంట్లోని సోఫాని ముందుగా దుమ్ముపోయేలా పొడి గుడ్డతో దులపండి. ఇంట్లో వాక్యూమ్ క్లీనర్ ఉంటే దానిని కూడా వాడొచ్చు.


దుమ్ము దులిపేటప్పుడు కేవలం ఫర్నీచర్ ముందుగానే కాకుండా, మూలలు, వెనకాల మొత్తంగా పూర్తిగా దులపండి.కొన్నింటికి పాకెట్స్ ఉంటాయి. వాటిని కూడా చక్కగా క్లీన్ చేయండి.

ఇప్పుడు గోరువెచ్చని నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి అందులో క్లాత్‌ని ముంచి దానిని స్క్వీజ్ చేసి చక్కగా ఫర్నీచర్‌ని క్లీన్ చేయండి. దీని వల్ల ఫర్నీచర్ చక్కగా క్లీన్ అవుతాయి.

ఇత్తడి వస్తువులు కూడా..

ఇంట్లో ఇత్తడి వస్తువులు కూడా ఉంటాయి. ఇవి కూడా త్వరగా మసకబారిపోతాయి. వీటిని కూడా చక్కగా క్లీన్ చేసుకోవచ్చు. ఇందుకోసం అరకప్పు డిష్ వాష్, ఓ టీస్పూన్ ఉప్పు, కొద్దిగా పిండిని కలిపి వీటిపై చల్లి తేలిగ్గా క్లీన్ చేయొచ్చు. దీంతో వస్తువులు చక్కగా తెల్లగా మెరుస్తాయి.

ఉడ్ ఫర్నీచర్..



ఇక ఉడ్ ఫర్నీచర్‌ని తుడిచేందుకు పొడి వస్త్రాన్ని వాడండి. వీటిని మరింతగా మెరిసేలా చేయాలంటే వ్యాక్స్, పాలిష్ కూడా చేయొచ్చు.

వీటిమూలల్లో కర్పూరం, నాఫ్తలీన్ బాల్స్ వేయడం వల్ల అవి తేమని గ్రహించి పురుగు పట్టకుండా చూ-స్తాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వీటిని చక్కగా ఇలా క్లీన్ చేసుకోవచ్చు.

అదే విధంగా, దుమ్ముని క్లీన్ చేయాలంటే డిష్ వాష్ తీసుకుని నీటిలో కలిపి అందులో సాఫ్ట్ క్లాత్‌ని ముంచి బయటికి తీసి పిండి తడి గుడ్డతో ఫర్నీచర్‌ని రుద్దాలి.

తర్వాత పొడిగుడ్డతో తుడిచి వీటిని చక్కగా తుడవండి.

ఇలా క్లీన్ అయిన ఫర్నీచర్‌ని పూర్తిగా ఆరబెట్టండి.

పాతపాలిష్‌ని తొలగించడం..

కొన్ని వస్తువులు పాత పాలిష్‌తో చూడ్డానికి అంత బాగుండవు. వీటిని క్లీన్ చేయాలంటే.. ముందుగా కొద్దిగా టీ బ్యాగ్స్ తీసుకుని వేడినీటిలో వేసి డికాషన్ చేయాలి. ఇది గోరువెచ్చగా అయ్యే వరకూ ఉంచి గుడ్డపై దీనిని పోస్తూ కొద్దికొద్దిగా తుడవాలి. టీ నుంచి వచ్చే టానిక్ యాసిడ్ వుడ్‌ని క్లీన్ చేస్తుంది.

మరకలు దూరమవ్వాలంటే..

## పైనాపిల్ హల్వా, ఇలా చిటికెలో చేసేయచ్చు



పైనాపిల్ పేస్ట్రీలు, కేకులు అంటే ఎంతో మందికి ఇష్టం. వాటి ఫ్లేవర్ మనసును లాగేస్తుంది. ఇంట్లోనే చాలా తక్కువ సమయంలో సులువుగా పైనాపిల్ హల్వాను చేసుకోవడం ఇక్కడ చెప్పాం. ఇది రుచితో పాటూ ఎంతో ఆరోగ్యాన్ని అందిస్తుంది. పిల్లలకు చాలా నచ్చేలా ఉంటుంది దీని టేస్ట్. ఎలా చేయాలో చదవండి మరి.

కావాల్సిన పదార్థాలు

పైనాపిల్ ముక్కలు - రెండు కప్పులు
పంచదార - 200 గ్రాములు
కోవా - అర కప్పు
నెయ్యి - రెండు స్పూనులు
యాలకుల పొడి - ఒక టీస్పూను
జీడిపప్పులు - నాలుగు
కిస్‌మిస్‌లు - ఎనిమిది

తయారీ ఇలా


1. పైనాపిల్ పండ్లను చిన్న ముక్కలుగా కోసుకోవాలి.
2. ముక్కలు పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. నీళ్లు ఉండకూడదు.
3. స్టవ్ పై కళాయి పెల్లి నెయ్యి వేయాలి. అందులో పైనాపిల్ ముక్కలను వేసి వేయించాలి.
4. ముక్కలు కాస్త వేగి మెత్తగా అవుతాయి. ఆ సమయంలో పంచదార, కోవా ముద్ద కూడా వేసి బాగా కలపాలి.
5. యాలకుల పొడి, జీడిపప్పులు తురుములు కూడా వేసి బాగా కలపాలి.
6. అంతా దగ్గరగా ముద్దలా అయ్యేదాకా కలియబెట్టాలి. స్టవ్ చిన్న మంట మీద ఉండేలా చూసుకోవాలి. లేకుంటే మాడిపోయే ప్రమాదం ఉంది. చివరగా కిస్‌మిస్‌లు చల్లి స్టవ్ కట్టేయాలి. అంతే టేస్టీ పైనాపిల్ హల్వా రెడీ అయినట్టే. మీరు వండుతున్నప్పుడే మంచి సువాసన వస్తుంది హల్వా.
7. ఒక ప్లేటులో పైనాపిల్ హల్వాను వేసి ముక్కలుగా కోసుకోవాలి.

తింటే ఎన్ని ప్రయోజనాలో...

పైనాపిల్ పండు కొయ్యడం కష్టమని చాలా మంది కొనడానికే ఇష్టపడరు. కానీ దాని వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు ఒక్కసారి మూడు ముక్కల దాకా తినగలరు. ఆ తరువాత కొంచెం నాలుక పూసినట్టు అవుతుంది. అదే ఇలా హల్వా చేసుకుంటే ఎంతైనా తినేయగలరు. ఈ పండులో 85 శాతం నీరే. చక్కెర 13 శాతమే ఉంటుంది. వీటిలో %ూ, దీ, జ% విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. దీని తినడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు కూడా కరుగుతాయని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పండుకు కాస్త తేనె రాసుకుని తింటే శక్తి పెరుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి అనాస చాలా మేలు చేస్తుంది. ఈ పండు రసం గొంతు నొప్పిని తగ్గిస్తుంది. దీనిలో ఉండే పోషకాలు చర్మాన్ని మెరిపిస్తాయి. కంటి చూపును మెరుగుపరచడంలో కూడా ఇవి ముందుంటాయి.

# 250 ఏళ్ల కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా శ్రీలీల.. రెమ్యునరేషన్ ఎన్ని కోట్లంటే?





కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మైసూర్ శాండల్ సోప్‌కు స్టార్ హీరోయిన్ తమన్నా భాటియాను బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడంపై కన్నడ సీమ రగిలిపోతోన్న సంగతి తెలిసిందే. దాదాపు 6.2 కోట్ల పారితోషికంతో తమన్నాకు ఈ బాధ్యతను కట్టబెట్టింది సిద్ధరామయ్య ప్రభుత్వం. అయితే కర్ణాటకలో ఎంతో మంది ప్రముఖులు, ప్రతిభావంతులు ఉండగా పరాయి రాష్ట్రానికి చెందిన నటిని మైసూర్ శాండల్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా నియమించడం వివాదానికి దారి తీసింది. కర్ణాటక సంఘాలు, పార్టీలు, ప్రముఖులు ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. ఈ క్రమంలో కర్ణాటకకి చెందిన యువ కథానాయిక శ్రీలీల అదిరిపోయే ఆఫర్ అందుకున్నారు. ఈ వివరాల్లోకి వెళితే..

చేతినిండా సినిమాలతో శ్రీలీల బిజీ ప్రస్తుతం టాలీవుడ్‌లో బిజీగా ఉన్న హీరోయిన్ ఎవరంటే ఖచ్చితంగా వినిపించే పేరు శ్రీలీల. ధమాకాతో లైమ్ లైట్‌లోకి వచ్చిన ఈ ముద్దగుమ్మ ఆ తర్వాత భగవంత్ కేసరి, గుంటూరు కారం వంటి భారీ బడ్జెట్ సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంది. ఇక పుష్ప 2లో కిస్సిక్ సాంగ్‌తో దేశాన్ని ఊపేసి నేషనల్ వైడ్ పాపులర్ అయ్యింది. అందం, అభినయం, డ్యాన్స్‌తో క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. చాలా చిన్న వయసులోనే బాలీవుడ్ ఆఫర్ కూడా అందుకోవడంతో శ్రీలీల అదృష్టంపై సీనియర్ హీరోయిన్లు, అప్ కమింగ్ హీరోయిన్లు అసూయ పడుతున్నారు. ఏళ్లుగా నిరీక్షిస్తున్న తమ వల్ల కానిది శ్రీలీల ఈజీగా సాధిస్తోందని కుళ్లుకుంటున్నారు.

ఆషికి 3తో బాలీవుడ్‌లోకి బాలీవుడ్ స్టార్ హీరో కార్తీక్ ఆర్యన్ సరసన ఆషికి 3 అనే సినిమా ద్వారా బాలీవుడ్‌లో అడుగుపెడుతున్నారు శ్రీలీల. అనురాగ్ బసు ఈ చిత్రానికి దర్శకుడు. దీపావళి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారు. దీనిలో భాగంగా శరవేగంగా సినిమాను పరుగులు పెట్టిస్తున్నాడు అనురాగ్. అయితే అషికి 3 ఇంకా సెట్స్ మీద ఉండగానే శ్రీలీల హిందీలో మరో ఆఫర్ అందుకున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మరో స్టార్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా సరసన శ్రీలీల ఆడిపడనుందట. ఆనంద్ ఎల్ రాయ్ ఈ సినిమాను నిర్మిస్తుండగా.. రాజ్ సాండియాలా దర్శకత్వం వహిస్తారని బీటౌన్ టాక్. అయితే దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఇక తెలుగులో జూనియర్, మాస్ జాతర, లెనిన్, తమిళంలో పరాశక్తి సినిమాలలో శ్రీలీల నటిస్తున్నారు.

టాప్ బ్రాండ్స్‌కు అంబాసిడర్‌గా సినిమా హిట్, ఫ్లాపులతో సంబంధం లేకుండా శ్రీలీల వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇక బ్రాండ్ అండార్స్‌మెంట్స్‌తోనూ ఈ ముద్దుగుమ్మ భారీగా సంపాదిస్తోందట. న్యూడ్ స్కిన్ కేర్, అమృత గ్రూప్, ప్రెస్టా వుమెన్స్ వేర్, నీరూస్ తదితర బ్రాండ్స్‌కు శ్రీలీల అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. తాజాగా శ్రీలీల అండార్స్‌మెంట్స్ కెరీర్‌లోనే మైల్ స్టోన్ అనదగ్గ ఆఫర్ వచ్చింది.

శ్రీలీలతో యూకే కంపెనీ డీల్ పర్సనల్ కేర్, కాస్మోటిక్స్, ఫ్రాగ్‌రెన్సెస్ విభాగంలో ప్రపంచంలోని అగ్రగామి సంస్థల్లో ఒకటైన యార్డ్లే లండన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లండన్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీకి దాదాపు 255 ఏళ్ల చరిత్ర ఉండగా.. ప్రపంచంలోని అత్యంత పురాతన కంపెనీల్లో ఒకటిగా యార్డ్లేకు పేరుంది. 2009లో యార్డ్లేను భారత కార్పోరేట్ దిగ్గజం విప్రో ఎంటర్‌ప్రైజెస్ కొనుగోలు చేసింది. ఇంతటి చరిత్ర కలిగిన ఈ సంస్థలోని ఫ్రాగ్‌రెన్సెస్ విభాగానికి గాను భారత్‌లో శ్రీలీల ప్రమోట్ చేయనుండటం విశేషం.

పారితోషికం ఎంతంటే? అయితే ఇందుకు గాను శ్రీలీల ఎంత మొత్తంలో పారితోషికం అందుకుంటున్నారన్నది తెలియరాలేదు. ప్రస్తుతం బ్రాండ్ ప్రమోషనింగ్ కోసం రూ.50 లక్షల నుంచి రూ.75 లక్షల మధ్య శ్రీలీల ఛార్జ్ చేస్తుండటంతో ఇది కూడా అదే స్థాయిలో లేదా ఆపైనా ఉండే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. యార్డ్లే నుంచి శ్రీలీల పారితోషికంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే దానిపై త్వరలోనే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవిందే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరవైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యురిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# మహేష్ బాబు వదిలేసిన 1800 కోట్ల సినిమా.. థియేటర్లు బద్దలయ్యేవి.. ఆ మూవీ ఏంటంటే?



సూపర్ స్టార్ మహేష్ బాబు ప్రస్తుతం ఇండియాస్ బిగ్గెస్ట్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం హైదరాబాద్ లోనే మూడవ షెడ్యూల్ జరుగుతోంది. చిత్రీకరణ విషయంలో మాత్రం జక్కన్న ఎస్. ఎస్. ఎం.బి 29 సినిమాను శరవేగంగా కొనసాగిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ బ్యూటీ ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. మలయాళం సూపర్ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలా ఉంటే మహేష్ బాబు చివరిగా గుంటూరు కారం చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. అది సూపర్ స్టార్ మహేష్ బాబు ఇప్పటివరకు రెగ్యులర్ క్యారెక్టర్లలోనే నటిస్తూ వచ్చారు. కానీ అభిమానులు మాత్రం ఆయనను పవర్ఫుల్ రోల్స్ లో చూడాలని ఎంతగానో ఆశిస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వదిలేసుకున్న 1870 కోట్ల సినిమా గురించి తాజాగా న్యూస్ బయటకు వచ్చింది. ఆ సినిమా చేసి ఉంటే మాత్రం మహేష్ బాబు ఇండియా ను షేక్ చేసే వారిని సినీ ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు.

ఇంతకీ ఆ సినిమా ఏంటో తెలిస్తే అందరూ షాక్ అవ్వాల్సిందే. క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కాంబినేషన్లో వచ్చిన పుష్ప చిత్రమే కావడం విశేషం. అయితే ఈ సినిమాకు మొదట హీరోగా మహేష్ బాబు అని అనుకున్నట్టుగా ఇప్పుడు తెలుస్తోంది. కానీ మహేష్ బాబు ఆ సినిమాలు వదులుకోవడంతో అల్లు అర్జున్ వద్దకు వెళ్లిందని ఫిల్మ్ సర్కిల్స్ లో గుసగుసలు నడుస్తున్నాయి. ఇక అల్లు అర్జున్ టెర్రిఫిక్ పెర్ఫార్మెన్స్ తో పుష్ప, పుష్ప 2 చిత్రాలు ఎంతటి సెన్సేషన్ క్రియేట్ చేశాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

రీసెంట్ గా వచ్చిన పుష్ప 2 చిత్రం ఏకంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. 1870 కోట్లు గ్రాస్ కలెక్ట్ చేసి ఇండియాలోనే హైయెస్ట్ గ్రాస్ కలెక్ట్ చేసిన రెండవ సినిమాగా రికార్డు సెట్ చేసింది. బాహుబలి 2 సాధించిన బాక్సాఫీస్ కలెక్షన్లు 1810 కోట్లను దాటేసి మరి ఈ రికార్డును సెట్ చేయడం సెన్సేషన్ గా మారింది. మన వైపు అల్లు అర్జున్ కు పుష్ప పాత్రలో నటించినందుకు ఏకంగా బెస్ట్ యాక్టర్ విభాగంలో నేషనల్ అవార్డు వరించిన సంగతి తెలిసిందే. ఇక నెక్స్ట్ పుష్ప 3 కూడా రాబోతుంది. ఆ పార్ట్ లో విజయ్ దేవరకొండ నటిస్తారని తెలుస్తోంది.

అయితే ఇంతటి సెన్సేషన్ క్రియేట్ చేసిన పుష్ప చిత్రాన్ని మహేష్ బాబు ఎందుకు వదులుకున్నారా అన్నది ఇప్పుడు మిలియన్ డాలర్ క్వశ్చన్ గా మారింది. అయితే పుష్ప చిత్రం ప్రారంభానికి ముందు మహేష్ బాబు ఇంట్లో వరుసగా విషాదాలు నెలకొనడం, గుంటూరు కారం చిత్రం తర్వాత ఎస్ఎస్ రాజమౌళి తో సినిమాకు కమిట్ అవ్వడమే కారణం అని తెలుస్తుంది. ఇక పుష్ప చిత్రమే కాదు, శంభాజీ మహారాజ్ జీవిత కథతో వచ్చిన చావా చిత్రాన్ని కూడా మహేష్ బాబు వదిలేసారంట. ఈ హిస్టారికల్ ఫిలిం లో మహేష్ బాబు నటించిన మాత్రం మరింత బీభత్సం సృష్టించే వారిని ఫ్యాన్స్ అభిప్రాయపడ్డారు. ఇలా తన ముందుకు వచ్చిన రెండు బ్లాక్ బస్టర్ మూవీస్ ను మహేష్ బాబు వదులుకోవడం ఆసక్తికరంగా మారింది. ఎస్. ఎస్. ఎం.బి 29 తో మాత్రం ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను చెల్లాచెదురు చేస్తారని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఆ ప్రాజెక్టుకు మార్కెట్లోనూ భారీ డిమాండ్ ఉండింది.

# భైరవం మూవీ రివ్యూ అండ్ రేటింగ్

దేవీపురంలో జమీందార్ వంశానికి చెందిన గజపతి (మనోజ్ మంచు)కి గ్రామంలో పేరు ప్రతిష్టలు ఉన్నప్పటికీ.. పేదరికం వెంటాడుతుంటుంది. గజపతికి తన ఊరిలోనే పెద్దరికాన్ని ప్రదర్శించే వరద (నారా రోహిత్), అనాథగా బతికే శ్రీను (బెల్లంకొండ శ్రీను) ప్రాణస్నేహితులుగా ఉంటారు. ఇదిలా ఉండగా, ఆ గ్రామంలోని ఆలయ ధర్మకర్తగా గజపతి నానమ్మ (జయసుధ) ఉంటారు. ఆలయ భూములు కాజేయడానికి మంత్రి (శరత్ లోహితస్య) పన్నాగం పన్నుతాడు.

అనాథ అయినప్పటికీ శ్రీనును కన్నబిడ్డగా ప్రజలు ఎందుకు చూస్తారు? శ్రీనుతో వెన్నెల (అదితి శంకర) లవ్ ట్రాక్ ఎలా సాగింది? గజపతిని భార్య నీలిమ (ఆనంది) ఎలా వేధించింది. భార్య ఒత్తిళ్లకు గజపతి తన మనసును ఎలా మార్చుకొన్నాడు. ప్రాణస్నేహితులుగా ఉండే గజపతి, వరద, శ్రీను మధ్య మంత్రి ఎలా చిచ్చు పెట్టారు. వరద స్నేహం కోసం ప్రాణాలిచ్చేంత ప్రేమ ఉన్న గజపతి తన స్నేహితులకు ఎందుకు ఎదురు తిరిగాడు? వరద, గజపతి, శ్రీను మధ్య విభేదాలు ఎలాంటి పరిస్థితులకు దారి తీశాయి? అనే ప్రశ్నలకు సమాధానమే భైరవం సినిమా కథ.

పోలీస్ ఇన్స్‌పెక్టర్ (సంపత్ రాజ్) తన ఉద్యోగానికి రాజీనామాను పై అధికారికి సమర్పించడంతో సినిమా హై నోట్‌లో మొదలవుతుంది. తన రాజీనామాకు కారణం చెప్పడం మొదలు పెట్టడంతో దేవీపురంలో ముగ్గురు ప్రాణ స్నేహితుల కథను ఎమోషనల్‌గా దర్శకుడు ప్రారంభించాడు. ముగ్గురు హీరోల ఇంట్రడక్షన్, ఎలివేషన్స్‌ను బాగానే డిజైన్ చేశాడు. ఆ తర్వాత శ్రీను ప్రేమ కథ, వరద, గజపతి ఫ్యామిలీ మధ్య ఉండే అన్యోన్యతను, కథను ఎస్టాబ్లిష్ చేయడానికి కాస్త టైమ్ ఎక్కువగా తీసుకొన్నట్టు అనిపిస్తుంది. ఫస్టాఫ్‌ను రెగ్యులర్, రొటీన్ ఫార్మాట్‌తో నడిపించినప్పటీకి.. ఇంటర్వెల్ ముందు పవర్‌ఫుల్ ఎపిసోడ్‌తో తొలిభాగాన్ని ముగించి సెకండాఫ్‌పై ఆసక్తిని పెంచాడు.

అయితే ముగ్గురు హీరోల మధ్య ఎమోషన్స్, బాండింగ్‌ను బలంగా ఎస్టాబ్లిష్ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆ దిశగా ప్రయత్నం సరిగా చేయలేదనే ఫీలింగ్ కలుగుతుంది. భావోద్వేగంతో చెప్పాల్సిన సన్నివేశాల్లో యాక్షన్ నింపడం వల్ల సినిమాలో సోల్ కాస్త మిస్ అయిందనిపిస్తుంది. ఇలాంటి లోపాలు ఉన్నప్పటికీ.. మామిడితోట సీన్ నుంచి మూవీలో సన్నివేశాలు నెక్స్ రేంజ్‌లోకి వెళ్తాయి. క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించిన తీరు విజయ్ కనకమేడల ప్రతిభ ఎంతో తెలుస్తుంది. సెకండాఫ్‌ను ఇంకాస్త బెటర్‌గా డిజైన్ చేయాల్సిందనే ఫీలింగ్ కలుగుతుంది. నటీనటుల ఫెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. బెల్లంకొండ శ్రీనివాస్ ఈ సినిమాకు బ్యాక్ బోన్‌గా నిలిచాడు. సినిమాలోని ఎమోషనల్ కంటెంట్‌ను తన పాత్ర ద్వారా బాగా ఎలివేట్ చేశాడు. నటుడిగా మరింత మెచ్యూరిటీని చూపించాడు. ప్రీ క్లైమాక్స్ నుంచి క్లైమాక్స్ సన్నివేశాల్లో తనలోని నట విశ్వరూపాన్ని చూపించే ప్రయత్నం చేశాడు. నారా రోహిత్, మనోజ్‌తో పాత్రలతో మమేకమై మంచి బాండింగ్‌ను ఆన్ స్క్రీన్‌పై ఎలివేట్ చేశాడు. ఇక మనోజ్ మంచు నటుడిగా మరో రేంజ్ పెర్ఫార్మెన్స్ చేశాడు. కాస్త విరామం తీసుకొన్నప్పటికీ.. సూపర్ క్యారెక్టర్‌తో రీ ఎంట్రీతో అదరగొట్టాడు. ఇండస్ట్రీలో తన టైమ్ స్టార్ట్ అయిందని గజపతి పాత్ర ద్వారా చాటి చెప్పాడు. నారా రోహిత్ విషయానికి వస్తే.. వరద పాత్రలో హుందాగా కనిపించాడు. తన పాత్రకు ఎంత ఎమోషన్ కావాలి? ఎంత యాక్షన్ కావాలో అంతే సమతుల్యాన్ని పాటించి సటిల్‌గా స్క్రీన్ పై కనిపించాడు. ఇక నాన్నమ్మగా జయసుధ పాత్ర అంతంత మాత్రమేగానే ఉన్నప్పటికీ.. స్క్రీన్ మీద కనిపించినంత సేపు ఆమె ప్రజెన్స్ బాగుంది. ఈ సినిమా కథను నడిపించే పాత్రలో నీలిమగా ఆనంది నటన బాగుంది. కేవలం గ్లామర్ పరంగానే కాకుండా ఆనంది పాత్రల స్వరూపాన్ని, సినిమా కథ దిశను మార్చే పాత్రలో ఒదిగిపోయింది. ఇక నారా రోహిత్ భార్య పాత్రలో పూర్ణిమగా దివ్య పిళ్లై ఎమోషనల్ కంటెంట్‌ను సినిమాకు అందించే విధంగా పెర్ఫార్మ్ చేశారు. వెన్నెల కిషోర్ కామెడీ పెద్దగా వర్క్ కాలేదు. సంపత్ రాజ్, శరత్, అజయ్, ఇతర పాత్రలు సినిమాలో గుర్తుంచుకొనే పాత్రల్లో కనిపించారు.

టెక్నికల్ అంశాల విషయానికి వస్తే.. ఈ సినిమాకు శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ ప్రధానమైన బలంగా మారింది. బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌తోనే కాకుండా హీరోల ఇంట్రడక్షన్ సాంగ్ సంక్రాతి పాట, అలాగే వెన్నెల, గిచ్చు గిచ్చు సాంగ్ ఆడియో పరంగా ఫుల్ జోష్‌ను కలిగిస్తే.. తెర మీద అదే జోష్‌ను చూపించారు. ఇక ఈ సినిమాలో మంచి మాస్ యాక్షన్ ఎపిసోడ్స్ ఉన్నాయి. వాటితో గ్రామంలోని వాతవరణాన్ని హరి కె వేదాంతం చక్కగా, చాలా సహజంగా చిత్రీకరించాడు. కేకే రాధామోహన్ ఈ మూవీని రాజీ లేకుండా మంచి క్వాలిటీతో సినిమాను అందించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్‌లో ఉన్నాయి. కంటెంట్‌పై మరింత దృష్టిపెట్టి ఉంటే బెస్ట్ మాస్ యాక్షన్ మూవీ అయి ఉండేదనిపిస్తుంది. తమిళంలో సూపర్ హిట్ అయిన గరుడన్ సినిమాకు భైరవం రీమేక్. ఈ సినిమాలో అన్ని రకాలు ఎమోషన్స్ ఉంటాయి. కొన్ని చోట్ల భావోద్వేగాలు లోపించాయి. యాక్షన్ పార్ట్ సినిమా ఫ్లేవర్‌ను మార్చేసింది. పాటల బాగున్నప్పటికీ వాటి ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడం వల్ల మంచి ఫ్లోలో వెలుతున్న స్టోరికి బ్రేకులు వేశాయా? అనిపిస్తుంది. ఈ సినిమా పక్కా మాస్ ఎంటర్‌టైనర్. బెల్లంకొండ శ్రీను, నారా రోహిత్, మనోజ్ మంచు ఫెర్ఫార్మెన్స్ ఈ సినిమాకు హైలెట్. కథ పరంగా పాత కథే.. కాకపోతే డిఫరెంట్‌గా చేయాలన్న ప్రయత్నం కొంత ట్రాక్ తప్పింది. టోటల్‌గా ఈ సినిమాను థియేటర్‌లో ఓసారి చూసేయొచ్చు అనేది నా అభిప్రాయం.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com